




ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

ఎపి ఆశా వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్

ప్రజాశక్తి-నెల్లూరు

వైసిపి ప్రభుత్వ హయాంలో ఆశాలపై రాజకీయ వేదింపులు అధికమైయ్యాయని, ఆశాల నియామకంలో సర్పంచ్, కమిటీల పెత్తనం లేకుండా ప్రభుత్వమే చేపట్టాలని ఎపి ఆశా వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి దుగ్గిరాల అన్నపూర్ణమ్మ డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలోని ములమూడి బస్టాండ్ ప్రాంతం నుంచి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం వరకు ఆశాలు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం డిఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా అన్నపూర్ణమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఆశాలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సచివాలయ వ్యవస్థ ప్రారంభమైన నాటి నుంచి ఆశాలపై పనిభారం అధికమైపోయిందన్నారు. ఆశాలపై ఇటీవల విధుల్లోకి వచ్చిన ఎంఎల్‌హెచ్‌పిల పెత్తనం ఎక్కువైపోయిందన్నారు. వైసిపి ప్రభుత్వ పాలనలో ఆశాలపై రాజకీయ వేధింపులు అధికమైయ్యాయన్నారు. అందులో భాగంగానే ఉదయగిరి ప్రాంతంలో శ్రీవాణి అనే ఆశాను సర్పంచ్ అకారణంగా విధుల నుంచి తొలగించారని, ఇది ఎంతో అమానుషమైన చర్య అన్నారు. ఆశాల చేత 15 నుంచి 20 ఏళ్ల పాటు ప్రభుత్వం పనిచేయించుకొని వయస్సు పైబడిపోయిందన్న కారణంతో వట్టి చేతులతో ఇంటికి పంపిస్తున్నారని, ఇది దుర్మార్గమైన చర్య అన్నారు. ఆశాలకు పనిభద్రత కల్పించడంతోపాటు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి ప్రతి నెల ఆశాలకు రూ.26 వేలు వేతనంగా అందజేయాలని డిమాండ్ చేశారు. ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె.విజయలక్ష్మి మాట్లాడుతూ ఆశాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం లేదని, అయితే 60 ఏళ్లు నిండిన ప్రభుత్వ ఉద్యోగులను ఏ విధంగా రిటైర్మెంట్ చేస్తున్నారో అదే తరహాలో ఒట్టి చేతులతో ఇంటికి పంపించడం దారుణమన్నారు. ఆశాల ధర్నాకు సిఐటియు జిల్లా అధ్యక్షులు టివివి ప్రసాద్ మద్దతు తెలిపారు. ఆశాలు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం చేసే ఆందోళన కార్యక్రమానికి సిఐటియుఅండగా నిలుస్తుందన్నారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం. పెంచలయ్యకు వినతిపత్రం అందజేసి తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఆటోయూనియన్ జిల్లా అధ్యక్షులు ఎం.రాజా, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు భాగ్య రేఖ , మధుసూధన, మేరి, వసుందర, ధనమ్మ, లక్ష్మి , సుజాత ఉన్నారు.



ర్యాలీగా వెళ్తున్న అంగన్‌వాడీలు

టిడిపిలోకి 'కోటంరెడ్డి'కి ఆహ్వానం..!

- ○చంద్రబాబునాయుడు గ్రీన్‌సిగ్నల్
- ○జిల్లా నాయకత్వం మౌనం
- ○కొందరు సుముఖత..మరికొందరు విముఖత

నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సొదరులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి టిడిపిలో చేరడానికి సర్వం సిద్ధమైంది. ఈనెల 24 మధ్యాహ్నం 2.14 నిమిషాలకు మంగళగిరిలోని టిడిపి ప్రధాన కార్యాలయంలో ఆపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకోనున్నారు. ఇక్కడ నుంచి భారీగా నేతలు, కార్యకర్తలతో తరలివెళ్లి చేరనున్నారు. కోటంరెడ్డి సోదరులు పార్టీలో చేరిక విషయమై ఆపార్టీ జిల్లా నాయకత్వం మౌనంగా ఉంది. చంద్రబాబునాయుడు, లోకేష్ ఇద్దరు నేతలు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిసింది. నెల్లూరు రూరల్ నియో జకవర్గంలో గిరిధర్‌రెడ్డి ఫ్లెక్సీలు వెలశాయి. టిడిపి జిల్లా నేతలు, అగ్రనేతల ఫొటోలతో ఆహ్వానం పలుకుతూ ఫ్లెక్సీలు వెలిశాయి.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సోదరులు టిడిపిలో చేరడం దాదాపు ఖరారైంది.ఇటీవల వైసిపితో విబేధించిన నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పార్టీకి దూరమయ్యారు. తాను టిడిపిలో చేరుతానని ఇప్పటికే ప్రకటించారు. నియమ నిబంధనలు కారణంగా తాను ప్రస్తుతం టిడిపిలో చేరడం లేదు. తన సోదరుడు గిరిధర్‌రెడ్డి టిడిపిలో చేరేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే పార్టీ జాతీయ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిసింది. అందులో భాగంగానే ఈనెల 24న మధ్యాహ్నం 2.14 నిమిషాలకు చంద్రబాబు సమక్షంలో చేరనున్నారు. కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అక్టోబర్‌లో టిడిపి తీర్థం పుచ్చుకోనున్నట్లు విశ్వసనీయ సమాచారం. టికెట్ దాదాపు ఆయనకే ఖరారు కానుంది. కోటంరెడ్డి సోదరులు టిడిపిలోకి రావడాన్ని కొందరు స్వాగతిస్తుండగా, మరికొందరు వ్యతిరేకిస్తున్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత మూడున్నరేళ్ల టిడిపి నేతలు, కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేశారని, అలాంటి వ్యక్తులు పార్టీలోకి వస్తే నష్టం జరుగుతుందని కొందరు వాదిస్తున్నారు. పార్టీ కష్టకాలంలో అబ్దుల్ అజీజ్ నెల్లూరు రూరల్‌లో నిలబడి పనిచేశారని, అలాంటి వ్యక్తికి టికెట్ ఇవ్వకుంటే తాము సహించమని మరికొందరు అంటున్నారు. ఇదే సమయంలో వైసిపి నేతలు అబ్దుల్ అజీజ్‌ను పార్టీలోకి తీసుకెళతారనే ప్రచారం సాగుతోంది. అబ్దుల్ అజీజ్ మేయర్‌గా వైసిపి తరపున గెలిచి, తరువాత టిడిపిలో చేరారు. రాజకీయాల్లో ఎప్పుడు ఏదైనా జరుగుతుందని పార్టీ నేతలంటు న్నారు. ప్రస్తుతం వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి రాకుండా ఎవరు కలిసి వస్తే వారిని ఆహ్వానించాలని ఆపార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే చంద్రబాబు నాయుడు కోటంరెడ్డి సోదరులకు టిడిపిలోకి ఆహ్వానిస్తున్నారని చెబుతున్నారు. పార్టీ అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్నా అమలు చేయాల్సి ఉంటుందని మరికొందరు అంటున్నారు.కోటంరెడ్డి సోదరులు ఇప్పటి వరకు జిల్లా నాయకత్వంతో ఎవరితోనూ కలిసి మాట్లాడినట్లు కనిపించడం లేదు. నేరుగా చంద్రబాబు, లోకేష్‌తోనే మాట్లాడినట్లు తెలుస్తోంది. శ్రీధర్‌రెడ్డి వల్ల కేసులు పెట్టించు కున్నవారు, దాడులు చేయిం చుకున్నవారు, ఇబ్బందులు పడ్డవారు మాత్రం ఆయన రాకను బహిరంగంగా వ్యతిరేకి స్తున్నారు. చంద్రబాబు నాయుడు మళ్లీ ముఖ్యమంత్రి కావాలి, పార్టీకి పూర్వవైభవం కావాలనుకుంటున్న వ్యక్తులు ఆహ్వానం పలుకుతున్నట్లు టిడిపిలోకి ఓ వర్గ నేతలు చెబుతున్నారు. పార్టీలో చేరిన తర్వాత జిల్లా నాయకులను నేరుగా కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి కలుస్తారని తెలుస్తోంది. ఒక్క నెల్లూరు రూరల్ నియోజకవర్గం దృష్టితో చూడకుండా రాష్ట్ర ప్రయోజనాల కోసం ఆలోచన చేయాలని అధిష్టానం చెబుతోంది. చంద్రబాబు నాయుడు జిల్లా నాయకులతో మాట్లాడిన తర్వాత అందరూ కలిసి పనిచేసేలా చూస్తారని తెలుస్తోంది. టిడిపిలోకి ఎవరైనా రావచ్చు. చేర్చుకునే అధికారం చంద్రబాబునాయుడుకు ఉందని మరికొందరు అంటున్నారు. కోటంరెడ్డి సోదరులు టిడిపిలోకి రావడాన్ని ఆపార్టీ జిల్లా నాయకత్వంలో భిన్నస్వరాలు ఉన్నాయి. 24న భారీ కార్ల ర్యాలీతో చంద్రబాబు నాయుడు సమక్షంలో కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి పార్టీ తీర్థం పుచ్చుకోనున్నారు. తర్వాత రాజకీయం ఎలా సాగుతుంది. ఏం జరుగుతుందో వేచి చూడాలి.



టిడిపిలో చేరడానికి సిద్ధమైన ఆహ్వాన పత్రాలు

పలువురు సిఐలకు స్థాన చలనం

బదిలీ ఉత్తర్వులు జారీ

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలోని ముగ్గురు సిఐలు బదిలీ చేస్తూ పోలీసు శాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయానికి చేరిన ఉత్తర్వ్యాల మేరకు గుంటూరు రేంజ్ ఐజి ఆదేశాలతో రేంజ్ కార్యాలయంలో పనిచేసే ముగ్గురు కొత్త వారిని నగర పరిధిలోని మూడు పోలీసు స్టేషన్లకు సిఐలుగా నియమించినట్లు ఎస్‌పి సిహెచ్ విజయరావు పేర్కొన్నారు. గుంటూరు రేంజ్ ఐజి ఉత్తర్వ్యాల మేరకు నగరంలోని సంతపేట పోలీస్ స్టేషన్ లో సిఐగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఎస్.కె. అన్వర్ బాషాను రేంజ్ కార్యాలయానికి బదిలీ చేశారు. ఆయన స్థానంలో రేంజ్ కార్యాలయంలో ఉన్న బి. కళ్యాణ రాజును నియమించారు. ఇప్పటి వరకు వేదాయపాళెం పోలీస్ స్టేషన్ సిఐగా పనిచేస్తున్న కె. నరసింహారావును రేంజ్ కార్యాలయానికి బదిలీ చేయగా ఆ స్థానంలో రేంజ్ కార్యాలయంలో ఉన్న పి. వెంకట నారాయణను నియమించారు. రూరల్ పోలీసు స్టేషన్ సిఐగా పనిచేస్తున్న కె. వెంకటరెడ్డిని రేంజ్ కార్యాలయానికి బదిలీ చేసి ,ఆ ఖాళీనీ రేంజ్ కార్యాలయంలో పనిచేస్తున్న పి. శ్రీనివాస రెడ్డి నియామకంతో భర్తీ చేశారు.

రాగిజావతో రక్తహీనత నివారణ

జెడ్‌పి చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ

ప్రజాశక్తి-నెల్లూరు

విద్యార్థులకు రాగి జావ అందజేయడం ద్వారా రక్తహీనత లోపాన్ని అధిగమించడం సాధ్యమౌతుందని, దీనిని దృష్టిలో ఉంచుకోని వైసిపి ప్రభుత్వం జగనన్న గోరుముద్ద పథకం అమలు చేస్తుందని జడ్‌పి చైర్మెన్ ఆనం అరుణమ్మ అన్నారు. మంగళవారం జగనన్న గోరుముద్ద పథకంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విద్యార్థులకు రాగిజావ అందజేసే కార్యక్రమానికి తిక్కన ప్రాంగణం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ కెవిఎన్ చక్రధర్‌బాబు, కందుకూరు ఎంఎల్‌ఎ మానుగంట మహీధర్‌రెడ్డిలతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులతో కలిసి జిల్లాలోని 2,590 పాఠశాలల్లోని 1,81,327 మంది విద్యార్థులకు రాగి జావ అందజేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం తిక్కన ప్రాంగణంలో జరుగుతున్న కార్యక్రమానికి హాజరైన విద్యార్థులకు రాగి జావను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ చక్రధర్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా విద్య, వైద్య రంగాల అభ్యున్నతితో పాటు ప్రజల సంక్షేమానికి పలు పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విద్యారంగంలో అనూహ్యమైన మార్పులకు శ్రీకారం చుడుతున్నారన్నారు. అందులో భాగంగా పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పన కోసం, నాడు నేడు పథకంలో అనేక పాఠశాలల రూపు రేఖలు మార్పు చేశారని, అదే సమయంలో నాణ్యమైన విద్యనందించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి గంగా భవాని, సమగ్ర శిక్ష ఆడిషనల్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ ఉషారాణి, ఇస్కాన్ ట్రస్ట్ ప్రతినిధులు స్వామి చంద్రకేశవ దాస్, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




ఆక్రమణకు గురైన కాలువ ఇదే..

ఆక్రమణలో కృష్ణపట్నం కాలువ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : నీటి పారుదల శాఖకు సంబంధించిన పారుదల కాలువ పోరంబోకు భూమి అక్రమణకు గురైంది.వేలాది ఎకరాలకు సాగు నీటిని సరఫరా చేసే ఆ కాలువను ఆక్రమిం చుకోవడం పట్ల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని వరిగొండ పంచాయతీ పరిధి లో కాకుపల్లి వద్ద కష్ణపట్నం పారుదల కాలువ భూమిని అదే ప్రాంతంలో నివాసముంటున్న ఆర్‌ఎంపి హరనాథ్ కబ్జా చేశారని రైతులు చెబుతున్నారు. ఇప్పటికైె నా సంబంధిత శాఖల ఉన్నత దికారులు జోక్యం చేసుకొని ఆ ర్‌ఎంపీ హరనాథ్ అక్రమణలో వున్న కష్ణపట్నం కాలువను వి డిపించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.పొలాలకు సాగునీటిని సరఫరా చేసే కాలువను ఆక్రమించుకోవడం విడ్డూరమని అఖిలపక్షం రైతు కన్వీనర్ తిరుమూరు విజయసేనారెడ్డి పేర్కొన్నారు. అక్రమణ చెర నుంచి కాలువను విడిపించే విషయం లో అధికారులు అనుసరిస్తున్న తీరును తప్పుబాట్టారు. వెంటనే విడిపించాలని, లేకపోతే అఖిలపక్షం రైతు కమిటీ ఆధ్వర్యంలో పోరాటానికి సిద్ధం అవుతామని హెచ్చరించారు.

భోజన ప్యాకెట్లు పంపిణీ

ప్రజాశక్తి -కందుకూరు

ఆకలితో ఉన్న వారి ఆకలిని తీరుద్దాం.. వాళ్ళ కళ్ళల్లో ఆనందాన్ని చూద్దాం అనే నినాదంతో శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు వారి అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం విజయవాడకు చెందిన ప్రత్తి కోటేశ్వరరమ్మ, బైసాని గోపాలరావు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల సహకారంతో, పొదిలికి చెందిన అప్పల వెంకట సత్యన్నారాయణ, మాధవి దంపతుల పెళ్ళి రోజు సందర్భంగా, శింగరాయకొండకు చెందిన శ్రీరామ సాయి బాబా వెల్ఫేర్ సొసైటీ ట్రెజరర్ జయవరపు అనూష భర్త ఆనంద్ పుట్టినరోజు సందర్భంగా కందుకూరు పట్టణం కోవూరు రోడ్డులో ఉన్న స్వర్ణ స్వయంకషి మానసిక వికలాంగుల ఆశ్రమంలో పిల్లలకు భోజన ప్యాకెట్లు అందజేశారు. శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు రవ్వా శ్రీనివాసులు పాల్గొన్నారు.

పొగాకు బేళ్లలో న్యూస్ పేపర్ పెట్టొద్దు

ప్రజాశక్తి -కందుకూరు

కందుకూరు రెండో వేలం కేంద్రంలో మార్చి 9 నుంచి వేలం ప్రారం భమైందని వేలం నిర్వహణ అధికారి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. మంగళ వారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ అత్యధిక ధర రూ.200. సరాసరి ధర 198.38 రూపాయలు పలుకుతుందని చెప్పారు. రైతుల దగ్గర ఉన్న పొగాకును కంపెనీ వారు కొన్న తర్వాత వారు పొగాకు బేళ్లలో న్యూస్ పేపర్‌లు కలిపి కడుతున్నారని పొగాకు బోర్డు వారికి తెలియజేసినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో న్యూస్ పేపర్ పెట్టొద్దని సూచించారు.


మాట్లాడుతున్న రాజగోపాల్‌రెడ్డి

అంగన్‌వాడీ కేంద్రాల్లో తనిఖీ

ప్రజాశక్తి - గుడ్లూరు

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఐసిడిఎస్ అధికారులు మండలంలోని అంగన్వాడీ కేంద్రాల్లో మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కొత్తపేట ,బసిరెడ్డి పాలెం, చెంచురెడ్డి పాలెంలో నాలుగు అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. చిన్నారుల శాతం పెంచాలని తల్లులు పిల్లలకి పౌష్టికాహారం సక్రమంగా అందించాలని ఉలవపాడు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని విజయలక్ష్మి ,స్థానిక సూపర్వైజర్లు తనిఖీల్లో పాల్గొన్నారు.

'ఆక్స్‌ఫర్డ్'లో ఉగాది సంబరాలు


కందుకూరులో...

ప్రజాశక్తి -కందుకూరు

స్థానిక పామూరు రోడ్డులోని ఆక్సఫర్డ్ పాఠశాలలో ముందస్తు ఉగాది సంబ రాలు మంగళవారం జరిగాయి. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి ప్రాంగణమంతా ఆలరించారు. పూజా కార్యక్రమం అనంతరం అందరికీ ఉగాది పచ్చడి పంచిపెట్టారు. ఆక్సఫర్డ్ సంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ తెలుగువారి కొత్త సంవత్సరం మొదటి రోజు జరుపుకునే వేసవి పండుగ ఉగాది అందరిలో ఆనందం నింపాలని తెలిపారు. పాఠశాల డైరెక్టర్ బాల భాస్కర్ మాట్లాడుతూ తెలుగువారి కొత్త సంవత్సరం కొత్త ఆశలు ఆశయాలు అందరికీ నెరవేరాలని శుభాకాంక్షలు తెలిపారు. కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, కళాశాల డైరెక్టర్ బి నరేంద్ర ,ప్రిన్సిపాల్స్ రామారావు, మల్లికార్జున ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కం దు కూ రు లో ని సంస్కృతి ఉన్నత పాఠశాలలో మంగళవారం సెమీ ఉగాది ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఉగాది ఉత్సవాలను పాఠశాల చైర్మన్ కొంకా చంద్రశేఖర్ ప్రారంభించారు. స్కూల్ ప్రిన్సిపాల్ మన్నెం ఎల్లయ్య నాయుడు, వైస్ ప్రిన్సిపాల్ పువ్వాడ శ్రీనివాసులు, ఎకడమిక్ డిన్ మల్లికార్జునరావు, ఏవోలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పొదలకూరు : షడ్రుచుల కలయిక ఉగాది పండుగ అని అభివర్ణించారు. పట్టణానికి చెందిన విజేత ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ కామాక్షి, ఆ పాఠశాల హెచ్‌ఎం స్వప్న రెడ్డి మంగళవారం స్కూల్ ఆవరణలో ముందస్తు ఉగాది వేడుకలు వైభవంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల ఆవరణమంతా రంగవల్లికలతో నింపారు, అధ్యాపకులు, విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో హాజరయ్యారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు మహిళా అధ్యాపకులు ఉగాది పచ్చడిని తయారుచేసి అందరికి పంచిపెట్టారు. ఉపాధ్యాయులు ఉగాది పండుగ విశిష్టత గురించి వివరించారు. అనంతరం విద్యార్థులు తెగలు భాష ఔనత్యం తెలిపేలా అచ్చ తెలుగు గీతాలు ఆలపించారు. అకడమిక్ డీన్ పి.కవితవేణు, అధ్యాపకులు గహలక్ష్మి, చిన్నయ్య, సుస్మిత, రోషిణి, భవానీ, కష్ణవేణి, మస్తాన్ బీ ఉన్నారు.


పొదలకూరులో..

బైక్ అంబులెన్స్ అందిస్తారా..?

పార్లమెంట్‌లో 'వేమిరెడ్డి'

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

అంబులెన్స్ వెళ్లడానికి అవకాశం లేని చోట బైక్ అంబులెన్స్ ప్రవేశపెడుతారా? అని పార్లమెంట్‌లో రాజ్య సభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నించారు. ఎపిలోని కాకినాడ, ఇతర కొండ ప్రాంతాల్లో రోడ్డు సదుపాయం లేకపోవడంతో రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, అలాంటి చోట్ల కనీసం బైక్ అంబులెన్స్ ప్రవేశపెట్టాలని మంత్రిని కోరారు. ఈ బైక్ అంబులెన్స్‌లో గ్లూకోమీటర్, పల్స్ ఆక్సిమీటర్, శీతల నిల్వ కంటైనర్, వర్షం, వేడి నుండి రక్షణ మొదలైనవి అమర్చబడిందనే విషయం మంత్రిత్వ శాఖ దష్టిలో ఉందా అని అడిగారు. ప్రాథమిక వైద్యాన్ని అందించడంలో సహాయపడేందుకు ఇతర రాష్ట్రాలలో, ప్రత్యేకించి గిరిజన ప్రాంతాలు , గర్భిణుల రవాణా సౌకర్యార్థం ఇతర రాష్ట్రాల్లో దీనిని పునరావతం చేయడానికి చేస్తున్న ప్రయత్నాలు బైక్ అంబులెన్స్‌లను ఏర్పాటు చేయడానికి ఆర్థిక ఇతర రకాల సహాయం అందిం చబోతున్నారా అని ప్రశ్నించారు. అందుకు స్పందించిన కేంద్రమంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి అందిన సమా చారం ప్రకారం, గిరిజన సంక్షేమ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవి ద్యాలయం కాకినాడ సమన్వయంతో గిరిజన ప్రాంతాల్లో ఉపయోగించేందుకు బైక్ అంబు లెన్స్ ఆలోచనతో ముందుకు వచ్చిందన్నారు. ఎపి సమా చారం ప్రకారం, బైక్ అంబులెన్స్ కు పేర్కొనబడిన పరికరాలు అమర్చబడలేదని తెలిపారు.

విద్యార్థులకు రాగి జావ పంపిణీ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో జగనన్న గోరుముద్ద పథకాన్ని అమలు చేస్తున్న విషయం తెలిసిందే. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం జగనన్న గోరుముద్దతో పాటు రాగి జావ పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నుంచి ప్రారంభించింది మండలం సౌత్ ఆములూరు ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు షేక్. అహ్మద్ బాషా ఆధ్వర్యంలో మండల ఉపాధ్యక్షులు చెరుకూరు శ్రీనివాస్ నాయుడు విద్యార్థులకు రాగి జావను ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

గుడ్లూరు : నరసాపురం గ్రామంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం మంగళవారం జరిగింది. వైద్యాధికారి డాక్టర్ పి మారుతీ రావు 42 మంది రోగులను పరీక్షించారు. పరీక్షలు జరిపి మందులు ఇచ్చారు. నరసాపురం ప్రాథమిక స్కూల్లో ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన విద్యార్థులకు రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని వైద్యాధికారి ప్రారంభించారు. గంగవరపు నాగేశ్వరరావు, టీచర్ సైలారాణి, ఎఎన్‌ఎం శ్రీదేవి, ఆశా కార్యకర్త మంజుల, శ్రీనివాసులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



గుడ్లూరు మండలంలో..


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న టిడిపి నేత ఇంటూరి రాజేష్


క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి -కందుకూరు

రంజాన్ మాసం క్యాలెండర్‌ను టిడిపి జిల్లా ఉపాద్యాక్షులు ఇంటూరి రాజేష్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్రతకు, క్రమశిక్షణకు, మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ. ఈ నెల 23వ తేదీన చంద్ర దర్శనం చేసుకున్నప్పటి నుండి పవిత్ర రంజాన్ నెల మాసం ప్రారంభం అవుతుందన్నారు. మైనారిటి సోదరులు ఖాదర్ బాషా, టిడిపి మాజీ పట్టణ ముస్లిం మైనారిటి అధ్యక్షులు సయ్యద్ జియా, టిడిపి పట్టణ ఉపాధ్యక్షులు షేక్ యస్దాని, షేక్ ఖాదర్ బాషా, షేక్ నిషాద్, గౌస్ బాషా, రమేష్, ఉప్పు జి కరీముల్లా షేక్ పాల్గొన్నారు.

'మానుగుంట' ఉగాది శుభాకాంక్షలు

ప్రజాశక్తి -కందుకూరు :కందుకూరు నియోజకవర్గ ప్రజలకు ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి శోభకృత నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.ఉగాది సందర్భం గాప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.


ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి

శ్రీకాంత్, ఇంటూరి నాగేశ్వరరావు, రాజేష్ శుభాకాంక్షలు

ఉమ్మడి చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాలోని నియోజకవర్గ ప్రజలకు ఎంఎల్‌సి కంచర్ల శ్రీకాంత్ చౌదరి శోభకృత నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు ప్రజలకు తెలుగు నూతన సంవత్సరం ఉగాదితో మొదలవుతుందని తెలిపారు.
కందుకూరు నియోజకవర్గ ప్రజలకు,టిడిపి కుటుంబ సభ్యులకు, అభి మానులకు శ్రీ శోభకృత నామ సంవత్సరాన్ని పురస్కరించుకుని కందుకూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఉగాదిశుభాకాంక్షలు తెలిపారు.
కందుకూరు నియోజకవర్గ ప్రజలకు, టిడిపి అభిమానులకు, కార్యకర్తలకు, శోభకత్ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలను తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ తెలిపారు. ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

23న మెగా రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-నెల్లూరు : భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల వర్ధంతులను పురస్కరించుకొని అపోలో వైద్యశాల సెంటర్‌లో గురువారం మెగా రక్తదాన శిభిరం నిర్వహిస్తున్నట్లు 17వ డివిజన్ సిపిఎం శాఖ నాయకులు కట్టా సతీష్ తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక సిపిఎం శాఖ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. బ్రిటీష్ సామ్రాజ్య వాదులకు ముచ్చెమటలు పట్టించి, కంటిమీద కునుకు లేకుండా చేసి భారత దేశాన్ని వదిలి వెళ్ళాలంటూ ఎదురు నిలిచి పోరాటం చేసి అతి చిన్నవయస్సులోనే ఉరి కంబాన్ని ముద్దాడిన యువకిశోరాల 92వ వర్ధంతిని పురస్కరించుకొని మోగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువకులు, రక్తదాతలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో హెల్పింగ్ హ్యాండ్ సొసైటీ అధ్యక్షులు కుంచాల విజయభాస్కర్, స్థానిక నాయకులు ఎస్‌కె నజీర్, బి.ప్రసాద్, కె.పెంచలయ్య, నాగరాజు, సుధ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సిపిఎం నాయకులు కె సతీష్

వైసిసి నాయకుల నిరసన

ప్రజాశక్తి-నెల్లూరు :అసెంబ్లీలో స్పీకర్‌పై టిడిపి సభ్యుల ప్రవర్తనను నిరసిస్తూ వైసిపి ఎస్‌సి సెల్ నాయకులు నగరంలో నిరసన చేపట్టారు. మంగళవారం నగరంలోని విఆర్‌సి సెంటర్‌లో వైసిపి ఎస్‌సి సెల్ అధ్యక్షులు పందింటి కామరాజు, ఎస్‌టి సెల్ జిల్లా అధ్యక్షులు పాలకీర్తి రవి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు టిడిపి చర్యలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన చేపట్టారు.



సిఐ నాగేశ్వరరావుకు నివాళులు

ప్రజాశక్తి-మర్రిపాడు : ఆత్మకూరు సిఐగా విధులు నిర్వహిస్తూ సోమవారం హఠాత్తుగా గుండెపోటుతో మృతి చెందిన సిఐ మల్లి నాగేశ్వరరావు మృతికి సంతాపం ప్రకటిస్తూ, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐలు శ్రీనివాసులురెడ్డి, భాస్కర్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధులపై అంకితభావంతో పనిచేస్తూ మృతి చెందడం తీరని లోటని, వారికి శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, పోలీసు సిబ్బంది, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : సిఐ నాగేశ్వరరావు మృతికి నెల్లూరు జెడ్‌పి సభ్యులు కోఆప్టెడ్ షేక్ గాజుల తాజుద్దీన్ సంతాపాన్ని వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు సిఐ నాగేశ్వరరావు హఠాత్తుగా హార్ట్ స్ట్రోక్‌తో మృతి చెందడం బాధాకరమని తెలిపారు. ఆత్మకూరులో సిఐ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. మంచి వ్యక్తి, మంచి మానవ సంబంధాలు కలిగిన నాగేశ్వరరావు మృతి తీరని లోటని, మంచి అధికారి అతి చిన్న వయస్సులోనే మరణించడం బాధాకరమని తెలిపారు. వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

పాఠశాలలో మజ్జిగ చలివేంద్రం

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలంలోని కొండ బిట్రగుంట మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మజ్జిగ చలివేంద్రాన్ని ఎంఇఒ వి.జయంతి బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ బెంగళూరుకు చెందిన వ్యాపారవేత్త సంజయ్ రవికొండ మంగళవారం కడనూతల ఎస్‌సి, కోవూరుపల్లి జిసి, కొండ బిట్రగుంట, పాత బిట్రగుంట ఐదు పాఠశాలల్లో మజ్జిగ చలివేంద్ర ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రాగిజావ కార్యక్రమం సర్పంచ్ రాంగోపాల్ ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మద్దులూరి ప్రసాదరావు, విద్యా కమిటీ చైర్మన్ రావి శీనయ్య, సహోపాధ్యాయని డి.విజేత, పాత బిట్రగుంట ఎస్‌సి ప్రధానోపాధ్యాయులు ఎఎస్ ఆచారి సిఆర్‌పి రవి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పౌష్టికాహార మాసోత్సవాలు

ప్రజాశక్తి-ఉదయగిరి : మండలంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో మంగళవారం పౌష్టికాహార మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉదయగిరిలోని కోళ్ల వీధి, కరిమా వీధి, కొండకింద పల్లెల్లోని బండగానిపల్లి మినీ, వడ్డెపాలెం మినీ, సంజీవరాజు పల్లి, జి.చెర్లోపల్లి, ఉదయగిరి బీసికాలనీ అంగన్‌వాడీ కేంద్రాల్లో సిడిపిఒ పచ్చావ లావణ్య సూచనలతో ఈ మాసోత్సవాలను నిర్వహించి లబ్ధిదారులు, గ్రామస్తులతో కలిసి ఘనంగా నిర్వహించారు. అంగన్‌వాడీల నుండి ప్రభుత్వం అందించే ఆహారంతో పాటు తక్కువ ఖర్చుతో అందుబాటులో ఉండే వస్తువులతో పౌష్టిక ఆహారం ఎలా తయారు చేసుకోవాలనే అంశాలను వివరించారు. అనంతరం గ్రామాల్లో ర్యాలీ నిర్వహించడంతో పాటు అంగన్‌వాడీలు తయారు చేసిన పౌష్టిక ఆహారాన్ని ప్రదర్శన చేశారు. అంగన్‌వాడీ సెంటర్ల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను వివరించారు. కార్యక్రమాల్లో ఉదయగిరి కోళ్ల వీధి కార్యకర్త కే.ప్రమీల, ఎఎన్ఎం నూర్జహాన్, షేక్ గాజుల జబీన్, షేక్ చాంద్‌బేగం బండగానిపల్లి, వడ్డెపాలెం, సంజీవరాజు పల్లి, జి చెర్లోపల్లి కార్యకర్తలు జి.సుబ్బరత్నమ్మ, వెంకటమ్మ, రమాదేవి, శిరీష, హేమలత పాల్గొన్నారు.

తెల్లపాడులో సంగ్రామయాత్ర

ప్రజాశక్తి-కలిగిరి : ఎంఎస్‌పి జిల్లా కన్వీనర్ పందిటి అంబేద్కర్ మాదిగ, ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు నందిపోగు వెంగళరావు మాదిగ ఆధ్వర్యంలో ప్రారంభమైన మాదిగల సంగ్రామ పాదయాత్ర మండలంలోని తెల్లపాడు గ్రామంలో మంగళవారం నిర్వహించారు. అనంతరం పాదయాత్రను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఎస్‌సి వర్గీకరణపై బిజెఇ చేస్తున్న మోసాన్ని ఎండగడుతూ ప్రతిగ్రామంలో మాదిగలను చైతన్యం చేస్తూ ఏప్రిల్ 3న జరుగు బిజెపి జిల్లా కార్యాలయ ముట్టడిని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా తాము అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే వర్గీకరణకు చట్ట బద్ధత కల్పిస్తామని 2014ఎన్నికల మేనిఫెస్టో ద్వారా మాదిగలకు హామీనిచ్చిన బిజెపి నేటికి 9సంవత్సరాలవుతున్నా తమ పార్టీ సిద్ధాంత కర్త దీన్‌దయాల్ చెటోపాధ్యాయా భావజాలమైన అంత్యోదయ అనే అంశాన్ని గాలికి వదిలేసిందని వారు మండిపడ్డారు. అదేవిధంగా ఎంఎస్‌పి రాష్ట్ర నాయకులు గోచిపాతల వెంకటేశ్వర్లు మాదిగ మాట్లాడుతూ ప్రస్తుతం జరగబోవు పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని, లేని పక్షంలో 27, 28 తేదీల్లో చలో ఢిల్లీ కార్యక్రమం ద్వారా జంతర్ మంతర్ వద్ద మహాజన సోషలిస్టు పార్టీ ఆధ్వర్యంలో జరుగు మహా ధర్నాకు జిల్లా నుంచి అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. ఎంఎస్‌పి మండల కన్వీనర్ రోడ్డా హజరత్ మాదిగ, కో-కన్వీనర్ బొర్రా వెంగయ్య మాదిగ, ఎంఆర్ఎఫ్ నాయకులు ఐమూరి మోజెస్ మాదిగ, ఎంఆర్‌పిఎస్ నాయకులు కూనిపోగు ఇశ్రాయేల్, యద్దనపూడి రమణయ్య, మల్లెల బిరుమలేష్ మాదిగ, ఎంఎస్‌పి మహిళా నాయకురాళ్లు గోగు జానకి, మంద సుజాత, గంగపట్ల మురళి, బక్కా కృష్ణ మూర్తి, కర్రా సామియేలు, ఐమూరి సోలోమన్ రాజ్, గోసాల మధు, గోసాల మహేష్, కావూరి రాఘవేంద్ర, మొద్దు మస్తాన్, గోచిపాతల ఆనంద్, గంగపట్ల నాగరాజు, కర్రా రాజు, నందిపోగు నవీన్, కొంజేటి శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

పందిటి కామరాజుకు సన్మానం

ప్రజాశక్తి-కావలి : జిల్లా వైసిపి అధికార ప్రతినిధి పందిటి కామరాజుకి జిల్లా వైసిపి ఎస్‌సిసెల్ అధ్యక్షులుగా నియమించిన సందర్భంగా కావలి పట్టణ 12వ వార్డ్ ఇన్‌ఛార్జి చేవూరు కిరణ్ కుమార్ తన అనుచరులతో నెల్లూరు విఆర్‌సి సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద పందిటి కామరాజును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చేవూరు కిరణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే మరోవైపు పదవుల పంపకాన్ని కూడా చేపట్టారని, ప్రధానంగా ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ నేతలకు వైసిపిలో పదవులు మరే ప్రభుత్వంలో రాలేదని చెప్పారు.

దాడిని ఖండిస్తూ బ్లాక్ డే గా పరిగణిస్తూ నిరసన

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో జరిగిన వైసిపి దళిత ఎంఎల్‌ఎపై టిడిపి ఎంఎల్‌ఎలు చేసిన దాడిని ఖండిస్తూ బ్లాక్ డేగా పరిగణిస్తూ కావలి ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు వైసిపి జిల్లా ఎస్‌సిసెల్ అధ్యక్షులు పందిటి కామరాజు నెల్లూరు విఆర్‌సి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో నెల్లూరు, కావలి వైసిపి నాయకులు పాల్గొన్నారు.

అడవుల సంరక్షణ అందరి బాధ్యత



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : అడవులను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని భావితరాలకు అడవులే రక్ష అని ఆత్మకూరు ఫారెస్ట్ రేంజ్ అధికారి కె.రామకొండారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆత్మకూరు ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో రామ కొండారెడ్డి అధ్యక్షతన సిబ్బందికి వన సంరక్షణ సమితి (వీఎస్ఎస్) సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రేంజర్ రామకొండారెడ్డి మాట్లాడుతూ అడవికి నిప్పు అటవీ సంపదను కొల్లగొడుతున్న అడవులకు నిప్పు ప్రగతికి ముప్పు అనే నినాదంతో గ్రామీణ ప్రాంతాల్లోని అటవీ సంరక్షణ కోసం ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు. అడవికి నిప్పు పెడుతున్న వారిని గుర్తించి సమాచారం ఇవ్వాలని, అడవికి నష్టం కలిగిస్తే చట్ట ప్రకారం కఠిన శిక్షలు ఉంటాయని సూచించారు. గ్రామాలకు దగ్గరగా ఉన్న అటవీ ప్రాంతాన్ని కాపాడాల్సిన బాధ్యత ఆయా గ్రామస్తులు విఎస్ఎస్ సభ్యులపై ఉందన్నారు. అటవీ చట్టాలను గురించి లీగల్ అడ్వైజర్ విజయకుమార్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిఆర్‌ఒలు పిచ్చిరెడ్డి, రవి, గాలి రమణయ్య, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు పెంచల నరసయ్య, వాగాల శ్రీహరి పాల్గొన్నారు.

జయప్రతాప్‌కు ఉగాది పురస్కారం

ప్రజాశక్తి-కావలి : నెల్లూరు రోటరీక్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శోభకృత్ ఉగాది పురస్కారాల వేడుకలో కావలికి చెందిన ప్రముఖ న్యాయవాది, జర్నలిస్ట్ క్లబ్ సభ్యులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువజన అవార్డు గ్రహీత సిద్ది జయప్రతాప్ రెడ్డికి లభించింది. రోటరీ అధ్యక్షుడు కొండా శేఖరరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వేడుకలో జిల్లా కలెక్టర్ చక్రధర్ బాబు ఈ పురస్కారం అందజేశారు. వేడుకలో సీనియర్ రొటేరియన్ భరత్ కుమార్‌రెడ్డి, ఒమ్మిన సతీష్, కార్యదర్శి షమీవుల్లా పాల్గొన్నారు.

సిపిఎస్‌ను రద్దు చేయాలి

ప్రజాశక్తి-కోవూరు: సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్‌ను పునరుద్ధరించాలని ఎపి ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డేవిడ్‌వినజబు, మధుసూదనరావు డిమాండ్ చేశారు. మంగళవారం జరిగిన ఆల్ యూనియన్ సమావేశంలో వారు మాట్లాడారు. ఉమ్మడి సర్వీస్ రూల్స్ త్వరగా వచ్చే విధంగా ప్రభుత్వం ప్రయత్నం చేసి ఉపాధ్యాయుల ప్రమోషన్లకు ఆటంకలేకుండా చేయాలన్నారు. మెర్జింగ్ విధానంలో ప్రాథమిక పాఠశాలలు పూర్తిగా కనుమరుగయ్యే ప్రమాదం ఉందన్నారు. మెర్జ్ కానీ పాఠశాలలో రెండు మాధ్యమాలను కొనసాగించాలన్నారు. ఇప్పుడు ఉన్న సెమిస్టర్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. పిఎఫ్, ఏపీజిఎల్ఐకి సంబంధించి లోన్లు, సెకండర్ లీవ్ బిల్లుల సంవత్సరం నుండి పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఆ బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. విద్యార్థుల సంఖ్య తక్కువ నెపంతో పాఠశాలలను మూసేయరాదన్నారు.

విద్యార్థులకు రాగిజావ పంపిణీ

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని పాఠశాలల్లో ప్రభుత్వం విద్యార్థులకు గోరుముద్దలో భాగంగా పౌష్టికాహారం రాగిజావను మంగళవారం 69 ప్రభుత్వ పాఠశాలల్లో 4860 మంది విద్యార్థులకు అందించినట్లు ఎంఇఒ బాలకృష్ణారెడ్డి తెలిపారు. ఎండిఎం ఏజెన్సీలు మరింత దక్షతతో జాగ్రత్తగా రాగిజావను విద్యార్థులకు అందించాలని సూచించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల పరిషత్ అధ్యక్షులు సంఘర్షమ్మ పాల్గొని మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం విద్యాభివృద్ధే ధ్యేయంగా విద్యార్థుల శ్రేయస్సు కోసం పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని విద్యార్థులు వాటి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామ సర్పంచ్ శోభారాణి, పిసి చైర్మన్ సరోజనమ్మ, ప్రధానోపాధ్యాయురాలు ప్రసన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న గోరుముద్దలో భాగంగా స్కూల్ విద్యార్థులకు రాగిజావను నేటి నుండి ప్రారంభించింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ స్కూల్ మెనూలో 15 రకాల ఆహార పదార్థాలను ఉంచుతూ అందులో భాగంగా కొత్తగా రాగిజావను ప్రవేశ పెట్టడం చాలా మంచి పరిణామమని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం పరిచారు. వరికుంటపాడు మండలం తూర్పు రొంపి దొడ్ల లోని హైస్కూల్ లో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూలు సిబ్బంది మాట్లాడుతూ జగనన్న గోరుముద్దలో భాగంగా రాగిజావ విద్యార్థులకు ఇవ్వడం వల్ల వారిలో రక్తహీనత లాంటి అనారోగ్య సమస్యలు దూరమై విద్యార్థులు శారీరకంగా, మానసికంగా బలంగా తయారవుతారని తెలిపారు. రాగిజావలోని ఐరన్ విటమిన్ శరీరానికి మంచి ఉత్తేజాన్ని స్పందని పోషక విలువలు పెరుగుతాయని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఈ రాగిజావ వారానికి మూడు సార్లు అనగా మంగళవారం, గురువారం, శనివారం అందజేస్తారని తెలిపారు. విద్యార్థుల సంఖ్యను బట్టి రాగి పొడి బెల్లం పొడి ఉపాధ్యాయులు సరిచూసుకొని మంచి నాణ్యతతో విద్యార్థులకు అందజేస్తారని తెలియజేశారు. విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులున్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : విశ్వనాథరావుపేట పంచాయతీ రామస్వామిపాలెం మండల ప్రజా పరిషత్ పాఠశాల, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత బాలుర బాలికల పాఠశాలలో మంగళవారం జగనన్న గోరుముద్దలో భాగంగా సర్పంచ్ గుండారి మంజుల ఆధ్వర్యంలో పాఠశాలలోని విద్యార్థులకు రాగిజావను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపసర్పంచ్ పెంచి వెంకటేశ్వర్లు విద్యార్థుల ఆధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి బిట్రగుంట : పాఠశాలల్లో ప్రభుత్వం జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో అందిస్తున్న రాగిజావ ఆరోగ్యానికి చాలా మంచిదని ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కడనూతల గ్రామం ఎస్‌సి కాలనీలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థులకు రాగిజావ అందజేసి వారు మాట్లాడారు. ఎంఇఒ జయంత్ బాబు, ఎంపిడిఒ గోవింద రావు, ఇన్‌ఛార్జి ఎస్ఐ ఆదిలక్ష్మి, ఎఒ విజయలక్ష్మి, మండల అధ్యక్షులు మద్దిబోయిన వీరరఘు, కీర్తన, సుజాత, మేకల శ్రీను, ఏకే సుందర్ రాజ్, గందూరి శ్రీను, నాయబ్ రసూల్, సర్పంచ్, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు రాగిజావ అందజేస్తున్న ఎంఇఒ, ఎంపిడిఒ

ప్రజాశక్తి-ఉదయగిరి : జగనన్న గోరుముద్ద మార్పులో భాగంగా చేర్చిన రాగిజావను ఎంపిడిఒ ఐజాక్‌ప్రవీణ్, ఎంఇఒ షేక్ మస్తాన్ వలీ, సర్పంచ్ సయ్యద్ గౌస్ మొహిద్దీన్, ఎంపిటిసి సయ్యద్ సుభాన్ ప్రారంభించారు. మంగళవారం మండల పరిధిలోని దాసరిపల్లి, ఎంపిడిఒ కార్యాలయ ఆవరణంలోని దళితవాడ ప్రాథమికోన్నత పాఠశాలలో జగనన్న రాగిజావ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా జగనన్న గోరుముద్ద మధ్యాహ్న భోజన పథకాన్ని రాష్ట్రంలో అమలుచేస్తున్నారన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు జగనన్న రాగిజావ మంచి పౌష్టికాహారం తీసుకోవడం శుభ పరిణామమన్నారు. కార్యక్రమంతో విద్యార్థులు ఆరోగ్యంగా ఉల్లాసంగా, ఉత్సాహంగా, ఆనందంగా చదువు కోవడానికి దోహదపడుతుందన్నారు. అనంతరం దాసరిపల్లి ఎంపిటిసి సుభాన్, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మంచి ఉద్దేశంతో ప్రారంభిన కార్యక్రమానికి 200మంది విద్యార్థులకు జగనన్న రాగిజావ కోసం గ్లాసుల వితరణ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు షేక్ గాజుల ఫారుఖ్ అలీ, ఖలీల్, రామకృష్ణ పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఖాజామోహిద్దీన్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : జగనన్న గోరుముద్ద పథకంలో విద్యార్థులకు రాగిజావ అందించడం వల్ల విద్యార్థుల్లో పోషకాహార లోపం, రక్తహీనత లోపాన్ని దోహదపడుతుందని మంగళవారం చిలకపాడులోని పాఠశాల విద్యార్థులకు చిలకపాడు గ్రామ సర్పంచ్ సిద్ధం రెడ్డి రమాదేవి రాగిజావను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నాడు-నేడు కింద పాఠశాలలను అభివృద్ధి చేసి విద్యాభివృద్ధికి అనేక విధాలుగా కృషి చేస్తున్నారన్నారని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండలంలో 90పాఠశాలల్లో 4632మంది విద్యార్థులకు రాగిజావ అందించినట్లు విద్యాశాఖాధికారులు తెలియజేశారు.

ప్రజాశక్తి-దగదర్తి : విద్యార్థులకు మంచి పోషకాహారాలు అందించాలని ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గోరుముద్దలో భాగంగా రాగిజావ అందించాలని చెప్పడంతో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఈ కార్యక్రమం చేపడుతున్న చేపట్టినట్లు ఎంఇఒ ఎం.భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థులకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారన్నారు. పాఠశాలలో ప్రయివేటు పాఠశాలకు ధీటుగా ఉపాధ్యాయులు విద్యా బోధన అందిస్తున్నారని తెలిపారు. దగదర్తి మాజీ చైర్మన్ భాస్కర్, ఫస్ట్ చైర్మన్ చెంచురామయ్య, ప్రధానోపాధ్యాయులు వెంకటసుబ్బయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు రాగిమాల్ట్ పంపిణీ చేశారు. ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ వంటేరు మల్లికార్జున ఆధ్వర్యంలో 450 మంది విద్యార్థిని విద్యార్థులకు రాగిజావ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు టి.పుల్లయ్య, ఉపాధ్యాయులు తిరుపతయ్య, శేషయ్య, రమేష్, మధుసూదన శాస్త్రి, పెంచలయ్య, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగంలోని రాల్లచెలిక ప్రాంతంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో ఎంపిడిఒ గోపి, ఎంఇఒ జానకి రామ్ విద్యార్థులకు రాగిజావ పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులకు రాగి జావను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఇఒ జానకీరామ్ మాట్లాడుతూ విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించేందుకు సిఎం జగన్మోహన్ రెడ్డి ఈ మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. మండలంలో ఉన్న 57 పాఠశాలలకు మూడు రోజుల పాటు ఉదయం సమయంలో రాగిజావను అందజేస్తామని తెలిపారు.

ప్రజాశక్తి-కలిగిరి : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలనే ముఖ్య ఉద్దేశంతో వారానికి మూడు రోజులపాటు రాగి జావ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కలిగిరిలోని ఎపి మోడల్ స్కూల్ విద్యార్థులకు ఉపాధ్యాయులు రాగిజావను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న రాగిజావలో లభ్యమయ్యే పోషక పదార్థాలు, వాటి ప్రాధాన్యత గురించి వివరించి రక్తహీనత, ఐరన్ లోపం వంటి సమస్యలతో బాధపడుతున్న వారికి రాగిజావ ఎంతో మెరుగైన ఆరోగ్యాన్ని అందిస్తుందన్నారు. ఇప్పటికే మెనూలో భాగంగా పౌష్టిక విలువలు ఉన్న ఆహార పదార్థాలను నిత్యం విద్యార్థులకు వడ్డిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ఆశయాలకనుగుణంగా ఆహార పదార్థాల విషయంలో రాజీలేని ధోరణులను అవలంబిస్తున్నామన్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : విద్యతోపాటు విద్యార్థులకు ఆరోగ్యం కూడా ముఖ్యమని ఎఎస్‌పేట ఎస్ఐ పి.నరేష్ పేర్కొన్నారు. ఆయన మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానో ఉపాధ్యాయులు అబ్దుల్ హమీద్ ఆధ్వర్యంలో గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్ఐ విద్యార్థులకు రాగిజావను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు ఆరోగ్యం కూడా ముఖ్యమని ప్రభుత్వం విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా గోరుముద్ద కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి అందులో భాగంగా విద్యార్థులకు రాగిజావ అందజేయడం శుభపరిణామమన్నారు. కార్యక్రమంలో అదనపు ప్రధానోపాధ్యాయులు ఎస్.సుధాకర్ రావు, బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉగాది శుభాకాంక్షలు



- ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు నియోజకవర్గ ప్రజలకు నియోజకవర్గ ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి శోభకృత్ నామ ఉగాది సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాది పండుగ అంటేనే షడ్రుచుల సమ్మేళనమన్నారు. చిరు వేపపూత, మామిడి కాత, పులుపులో పులకింతతో పాటు ఆరు రుచులతో ఆనందంగా ఆరంభించే ఈ తెలుగు నూతన సంవత్సరాన్ని అందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఉప్పులో ఉండే గుణం జీవితంలో ఉత్సాహానికి, వేపపూతలోని చేదు జీవితంలో బాధ కలిగించే అనుభవాల గురించి, చింతలోని పులుపు మనం నేర్పుగా వ్యవహరించాల్సిన పరిస్థితులను, మామిడి ముక్కలలోని వగరు వంటి రుచులు కొత్త సవాళ్ల గురించి, చివరగా కారం మనల్ని సహనం కోల్పోయేటట్లు చేసే పరిస్థితులను గుర్తు చేస్తుందన్నారు. ప్రతిఒక్కరూ ఆనందాల ఈ తెలుగు నూతన సంవత్సరాదిని ఆనందంగా జరుపుకోవాలని ఆయన అందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియచేశారు.

స్వచ్ఛ అవార్డుకు దరఖాస్తులు

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్

ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో "ఉమెన్ ఐకాన్ లీడింగ్" స్వచ్ఛత అవార్డుల ఎంపిక కోసం 24 తేదీ లోపు స్వచ్ఛతలో ప్రతిభ చూపిన మహిళలకు దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ ఎం.రమేష్‌బాబు మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ప్రకటనలో తెలిపారు. పారిశుద్య ఘన వ్యర్థాల నిర్వహణలో ప్రతిభ చూపిన మహిళలకు స్వచ్ఛత అవార్డు కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలియజేశారు. వ్యక్తిగా స్వయం సహాయక, చిన్నతరహా సామాజిక మరుగుదొడ్లు నిర్వహణ, సెప్టిక్ ట్యాంక్ శుభ్రత, చెత్తలో సంపద తయారీ, పొడి చెత్తను వినూత్న రీతిలో వినియోగించడం, స్వచ్ఛతపై అవగాహన కల్పించడం మొదలైన విభాగాలో వీటిని అందచేస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల మహిళలు 24వ తేదీ లోపల ఆత్మకూరు పురపాలక సంఘం పరిధిలో ఉన్న సచివాలయం వార్డు శానిటైజేషన్ సెక్రటరీ వారి దగ్గర దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎంపికైన వారికి జూన్ 5 తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అవార్డు అందజేస్తామని కమిషనర్ తెలియజేశారు.

35 మంది గైర్హాజరు

ప్రజాశక్తి-ఉదయగిరి

ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం విద్యార్థులు మంగళవారం 35 మంది గైర్హాజరైనట్లు ప్రిన్సిపాల్ ఎం.కిరణ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో రెండవ సంవత్సరం విద్యార్థులు గణితం, ఒకేషనల్ బోటని, సివిక్స్ పరీక్షలు జరిగాయన్నారు. మొత్తం 374 మంది విద్యార్థులకు గానూ 339 మంది హాజరవగా 35 మంది గైర్హాజరయ్యారు.

విద్యాసామగ్రి అందజేత

ప్రజాశక్తి-కావలి



విద్యార్థులకు విద్యాసామగ్రిని అందజేస్తున్న దృశ్యం

స్థానిక శ్రీ పొట్టి శ్రీరాములు మున్సిపల్ పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు పెన్నులు, ప్యాడ్‌లు, పరీక్ష సామగ్రిని శ్రీచైతన్య జూనియర్ కాలేజ్ యాజమాన్యం మంగళవారం ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్ మాస్టర్ సుబ్బారావు దాతలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందించి వారిని ప్రోత్సహించడం ఎంతో అభినందనీయమన్నారు. పేరెంట్స్ కమిటీ వైస్ చైర్మెన్ సయ్యద్.ఘనీబాషా మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం ఆర్.టి.సి.బస్సులో హాల్‌టికెట్ చూపిస్తే చాలు పరీక్షా కేంద్రాలకు చేరుకునే అవకాశం కల్పించడం చాలా సంతోషించదగ్గ విషయమన్నారు. విద్యార్థులు ఈ చక్కటి విషయాన్ని దృష్టిలో పెట్టుకొని పరీక్షలు సునాయాసంగా రాసి, ఉత్తీర్ణత సాధించాలని కోరారు. తదుపరి జగనన్న గోరుముద్దలో భాగంగా విద్యార్థులకు రాగిజావ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎన్.మధుసూదనరావు, ఎస్. వెంకయ్య, మాలకొండయ్య, పాఠశాల పేరెంట్స్ కమిటీచైర్మెన్ గోళ్ల.అమరజ్యోతి, వైస్ చైర్మెన్ సయ్యద్. ఘనీబాషా, స్కూల్ అసిస్టెంట్ సయ్యద్. హయ్యుల్ హయ్యూమ్, 18వ వార్డ్ (వై.సి.పి.)ఇన్‌ఛార్జి షేక్.అబ్దుల్లా, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సచివాలయాల్లో ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి-దగదర్తి

మండలంలోని దగదర్తి, చెన్నూరు, తురిమెళ్ల, తదితర సచివాలయాల్లో మంగళవారం డిఎల్‌డిఒ కనకదుర్గ భవాని ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. అనంతరం చెన్నూరులో ఏర్పాటు చేసిన ఆధార్ సెంటర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆధార్ నమోదు చేయించుకుని వారికి నమోదు చేయించుకునే విధంగా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. సచివాలయంకు వచ్చిన అర్జీదారులకు ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఈశ్వరమ్మ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి వినతి

ప్రజాశక్తి-ఎఎస్‌పేట



వినతిపత్రం అందజేస్తున్న ఎండియులు

మండలంలో విధులు నిర్వహిస్తున్న ఎండియు ఆపరేటర్లు తమ సమస్యలు పరిష్కరించాలంటూ తహశీల్దార్ కార్యాలయ డిటి సతీష్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ జీతాలు మూడు నెలలుగా సక్రమంగా రావడం లేదని జీతాలు బ్యాంకు ఖాతాలో వేయడంతో ఏదో ఒక సాకుతో ఎక్కువ కటింగులు చేస్తున్నారని డీజిల్, పెట్రోల్ హమాలీల ఖర్చులకు తమ సొంత డబ్బులు వెచ్చించాల్సి వస్తుందని అలాగే రేషన్ డిస్ట్రిబ్యూషన్ కోసం హమాలీలకు తామే డబ్బులు ఇచ్చుకోవాల్సి వస్తుందని వాహనానికి ఫిట్నెస్ సర్టిఫికెట్ ఎఫ్‌సి కోసం తాము సొంత నిధులు వెచ్చించామన్నారు. ఈ సమస్యలన్నీ ప్రభుత్వం పరిష్కరించక పోతే ఏప్రిల్ 1వ తేదీ నుండి తాము రేషన్ డిస్ట్రిబ్యూషన్ కోసం వాహనాలు తిప్పలేమన్నారు. గతంలో పైవిషయాలను డిఎస్ఒ జెసి దృష్టికి తీసుకెళ్లిన ఇప్పటివరకు పరిష్కారం ఇప్పటికైనా అధికారులు తమ సమస్యలపై దృష్టి పెట్టి తమకు రావాల్సిన జీతం బకాయిలను వెంటనే విడుదల చేసి వాహనం మెయింటెనెన్స్ తదితర వాటికి కూడా అయ్యే ఖర్చును ప్రభుత్వం భరించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో ఎండియులు మహేంద్ర, వెంకటసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

పంటపొలాల్లో ఎంఎల్ఎ పరిశీలన



రైతుల సమస్యను వింటున్న సోమిరెడ్డి

ప్రజాశక్తి-సంగం

మండలంలోని తరుణవాయి గ్రామంలో వర్షాలకు దెబ్బతిన్న వరి పొలాలను మంగళవారం మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పరిశీలించారు. పంట నష్టం వివరాల గురించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అకాల వర్షాలకు లక్ష ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయన్నారు. జిల్లాలో 6వేల ఎకరాల పైన వరి, 1000 ఎకరాల శెనగ, పత్తి దెబ్బతిందన్నారు. ప్రభుత్వం నష్టపోయిన రైతులకు కచ్చితమైన నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. గతంలో కరువచ్చినా కృష్ణా జలాలు తీసుకొచ్చి మరీ ఎకరానికి నాలుగున్నర పుట్లు పండించిన ఘనత టిడిపి ప్రభుత్వానిది అని అన్నారు. వరి కోతలు ప్రారంభమైన ప్రభుత్వం ఇంతవరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించ కపోవడంతో దళారుల ఇష్టారాజ్యం అయిపోయిందని మండిపడ్డారు. టిడిపి మాజీ జిల్లా కార్యదర్శి బాణా శ్రీనివాసులు రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కలిగిరి : ఇటీవల అకాల గాలి వానతో నష్టపోయిన ప్రాంతాలు పంటలను మంగళవారం ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి పరిశీలించి భాదితులకు భరోసా కల్పించారు. కలిగిరి మండలం కుమ్మరకొండూరు, క్రాకుటూరు గ్రామాలలో పర్యటించి నష్ట పోయిన ప్రాంతాలను పంటలను కావలి ఆర్‌డిఒ శీనానాయక్ వ్యవసాయ శాఖ అధికారులు ఇతర అధికారులు నాయకులతో కలసి పర్యటించి దెబ్బతిన్న పంటపొలాలకు వెళ్లి పంట నష్ట పోయిన రైతులకు ప్రభుత్వం ద్వారా ఆదుకొనేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించి బాధిత రైతులకు భరోసానిచ్చారు. జెడ్‌పిటిసి పాలూరి మాల్యాద్రిరెడ్డి, మండల కన్వీనర్ కాటం రవీందర్ రెడ్డి, మొలక శ్రీనివాసులు, బొల్లినేని వెంకట సత్యం, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-జలదంకి : అకాల వర్షానికి పంట నష్టపోయిన ప్రతి రైతన్నకు ప్రజలకు ప్రభుత్వం నుంచి పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకుంటామని ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం జలదంకి మండలంలోని అన్నవరం పంచాయతీలో దెబ్బతిన్న వరి పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాలు తాను ఉన్న సమయంలో అకాల వర్షం కురిసిందని పంటలు దెబ్బ తిన్నాయని విషయాన్ని నేతలు తన దృష్టికి తీసుకువచ్చారన్నారు. కావలి ఆర్‌డిఒ శీనానాయక్ మాట్లాడుతూ పంట నష్టం అంచనా నివేదికను సిద్ధం చేసి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ క్రాప్ నమోదు చేసిన చేయకపోయినా నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం చేస్తామన్నారు. తహశీల్దార్ పద్మావతి, ఎంపిడిఒ శ్రీధర్, మండల వ్యవసాయ అధికారిణి శైలజ, మండల అధికారులు, నెల్లూరు జిల్లా ప్రచార విభాగం అధ్యక్షులు పాలవల్లి మాల కొండారెడ్డి, మండల అధ్యక్షులు గోచిపతల వెంకటరమణయ్య, గుర్రం జగ్గయ్య, సింగిల్ విండో అధ్యక్షులు కేతిరెడ్డి రవీంద్రారెడ్డి, కేశవరం సర్పంచ్ రావి ప్రసాదు నాయుడు, అన్నవరం సచివాలయం కన్వీనర్ దామెర్ల దేవదాసు, వైసిపి నాయకులు గుమ్మిడి రమేష్, వైసిపి మండల నాయకులు పాల్గొన్నారు.



కలిగిరి పొలాల్లో ఎంఎల్ఎ పరిశీలన

ఆర్ఎస్ఆర్‌లో ప్రాంగణ ఎంపికలు

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం కడనూతల గ్రామంలోని రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఆల్‌స్టోన్ మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ వారి సౌజన్యంతో ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో మెగా జాబ్ ఎంపికలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ ఎంపికలకు జిల్లా నలుమూలల నుంచి 715 మంది హాజరు అయ్యారని, ఈ ఎంపికలకు 28 సాఫ్ట్‌వేర్, నాన్ సాఫ్ట్‌వేర్ కంపెనీలు హాజరయ్యాయన్నారు. దాదాపు 427 పైగా విద్యార్థులను ఎంపిక అయ్యారని, ప్రాంగణ ఎంపికలకు టెక్ మహేంద్ర, హావెల్స్, బ్లూస్టార్, పానాసోనిక్ వంటి దిగ్గజ కంపెనీలు హాజరై ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ ఆఫర్ లెటర్లను ఎంపికైన విద్యార్థులకు ఎంఎల్ఎ అందజేశారన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ కె.రాజారెడ్డి, ఆల్‌స్టోన్ సంస్థ ప్రతినిధులు, కంపెనీ ప్రతినిధులు కళాశాల ఎఒ ఆర్ వి రమణారెడ్డి, ప్లేస్మెంట్ అధికారులు, ఎ.మహేష్ రెడ్డి, బి.శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ బీమా నగదు అందజేత

ప్రజాశక్తి - ఆత్మకూరుఅర్బన్ : మండలంలోని అప్పారావుపాలెం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన అడుసుమల్లి సురేష్‌కుమార్ కుటుంబానికి వైఎస్ఆర్ బీమా తక్షణ సహాయం కింద రూ.10వేల ఆర్థిక సాయాన్ని స్థానిక వైసిపి రూరల్ నాయకులు పెమ్మసాని శ్రీనివాసులు నాయుడు, చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ హరిబాబు, విఆర్‌ఒ వెంకటేశ్వర్లు ఉన్నారు.